



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

బుధవారం | 27 ఆగష్టు 2025

పేజీలు 8




# సంస్థాగతంగా టిడిపిని బలోపేతం చేయడమే లక్ష్యం

-ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం

-టీడీపీ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

2లో








## ఎంపీడీవో కార్యాలయంలో లే-అవుట్ రెగ్యులరైజేషన్ అవగాహన సభ

2లో



## వినాయక చవితి సరుకుల కొనుగోళ్లలో కిక్కిరిసిన వారపు సంత ప్రాంగణం

2లో









## సంస్థాగతంగా టిడిపిని బలోపేతం చేయడమే లక్ష్యం

**రాజంపేట,మేజర్ న్యూస్:** రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ సంస్థాగతంగా మరింతగా బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేస్తామని,అన్ని గ్రామాల్లో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడం లక్ష్యంగా ముందుకు వెళ్తామని రాజంపేట టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. మంగళవారం పార్టీ పటిష్టత కోసం పార్టీ ముఖ్య నాయకులతో కలిసి గ్రామ నాయకులు,కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని,పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి మంచి రోజులు రానున్నాయని,పార్టీనీ ప్రతిష్ట చేసేందుకు ప్రతి ఒక్కరు చేయాలని,రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్తామని ఆయన తెలియజేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మండల పార్టీ అధ్యక్షులు,క్లస్టర్ ఇంచార్జ్లు, యూనిట్ ఇన్చార్జ్ లు,బూత్ కన్వీనర్లు,పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ పై దాడి చేసిన వ్యక్తికి రిమాండ్..



**తంబళ్లపల్లె మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె లో సోమవారం:ఆర్టీసీ బస్ డ్రైవర్ రామచంద్రారెడ్డి పై పరసతోపు పంచాయతీ పెండేరివారిపల్లెకు చెందిన పెండేరి చంద్రశేఖర్ దాడి చేశాడు.ఈ సంఘటనపై డ్రైవర్ రామచంద్రారెడ్డి తంబళ్లపల్లె పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి చంద్రశేఖర్ ను అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. మంగళవారం ముద్దాయి చంద్రశేఖర్ ను తంబళ్లపల్లె కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి నిందితుడికి 14 రోజులు రిమాండ్ కు తరలించాలని ఆదేశించారు. తంబళ్లపల్లె పోలీసులు ముద్దాయిని మదనపల్లి సబ్ జైలుకు తరలించారు.

## వినాయకుడి కృపాకటాక్షాలతో ప్రజలు ఆనందంగా ఉండాలి

### - ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి ఆకాంక్ష



బి.కొత్తకోట,మేజర్ న్యూస్: వినాయకుడి కృపాకటాక్షాలతో నియోజకవర్గం ప్రజలంతా ఆనందంగా జీవించాలని తంబళ్ల పల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ఆకాంక్షించారు.బుధవారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం శాసనసభ్యులు ద్వారకనాథ్ రెడ్డి మాట్లాడుతూ తొలి పూజలు అందుకునే బొజ్జ గణపయ్య పుట్టిన రోజయిన వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలు ఎంతో వైభవంగా జరుపుకుంటారన్నారు.పట్టణాల్లో ప్రతి వీధిలో,గ్రామాల్లో ప్రతి పల్లెలో గణేశుడి విగ్రహాలను ఏర్పాటు చేసి 3,5,7,9,11 రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం నిమజ్జనం కార్యక్రమం నిర్వహిస్తారన్నారు.పోలీసు సూచనలకు లోబడి ప్రజలంతా పర్వదిన వేడుకలు జరుపుకోవాలని,ఆ గణనాథుడి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురవాలని,పంటలు బాగాపండాలని తద్వారా అందరూ బాగుండాలని ఆకాంక్షించారు.

## నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** విఘ్నాలను తొలగించే విజ్ఞానస్వరూపుడే వినాయకుడు ,వినాయక చవితి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన వైఎస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు విజ్ఞానానికి సంకేతంగా, విజయానికి మార్గదర్శిగా సర్వవిఘ్నాల అధిపతి వినాయకుడు నిలుస్తారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. వినాయకుడు అంటే



అంకిత భావానికి, అదృశ్య శక్తికి, అసాధ్యాన్ని సాధ్యమయ్యే బలానికి నిలువు దర్పణమన్నారు. ప్రతి కార్యం ఆయన ఆశీర్వాదంతోనే సాఫల్యాన్ని పొందుతుందన్నారు.చదువుకు, జ్ఞానానికి, విజయానికి, సామర్థ్యానికి మొదటిపీఠిక గణపతిదేనన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై స్పష్టమైన సందేశం ఇచ్చిన శ్రీనివాసులు భక్తితో పూజ చేయడం ఎంత అవసరమో, భూమాతను కాపాడటం కూడా అంతే అవసరమని పేర్కొన్నారు. అందుకే మట్టి గణపతులను ఉపయోగించి, ప్రకృతికి అనుకూలంగా పండుగ జరుపుకోవాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. వినాయకుడి దయతో వర్షాలు సంవృద్ధిగా కురవాలని, రైతులు,ప్రజలు సుభిక్షంగా, ఆరోగ్యంగా, సుఖ సంతోషాలతో, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## వినాయక చవితి సరుకుల కొనుగోళ్లలో కిక్కిరిసిన వారపు సంత ప్రాంగణం

**పీలేరు మేజర్ న్యూస్:** నేడు వినాయక చవితి పండుగ ఉండడంతో పీలేరు వారపు సంత ఆర్టీసీ బస్టాండు మార్కెట్ యార్డ్ ప్రాంతమంతను సరుకుల కొనుగోలుతో జనసంద్రంగా మారింది. దీనికి తోడు మంగళవారం వారపు సొంత ఉండడంతో కూరగాయలు కొనుగోలు వినాయక విగ్రహాలు కావలసి వారు మండలంలోని అన్ని గ్రామలవారు రావడంతో వ్యాపారాలు జోరుగా సాగాయి. వినాయక పూజకు కావలసిన చెరుకు గడలు అరటి పిలకలు సీతాఫలం కాయలు ఎలక్కాయలు సద్ద కంకులు మామిడి ఆకులు జిల్లేడు పూలు వంటి రకరకాల ఫల పుష్పాలను కొనుగోలు చేశారు. పంచాయతీ కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ క్రాస్ రోడ్ వరకు కొనుగోలుదారుల తో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. దానికి తోడు ఎల్ బి ఎస్ రోడ్డులో ఆర్ఓబి ఆలస్యంగా జరుగుతూ ఉండడంతో వాహనాల రాకపోకలు కూడా తీవ్ర అంతరాయం ఏర్పడింది. తిరుపతి రోడ్డులోని ఫారెస్ట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న వీధిలో అతి పెద్ద వినాయక విగ్రహం ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం వలే



ఈ సంవత్సరం కూడా లడ్డును తయారుచేసి వేలంపాటకు పెట్టగా 85వేల రూపాయలకు కొంతమంది వేలం పాడి సొంతం చేసుకున్నారు. ఆ లడ్డును భక్తులు చూడటానికి విగ్రహం ఎదుట ఉంచారు. ఉదయం 11 గంటలకు క్రాస్ రోడ్డులో సాయిబాబా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎన్ వీరయ్య జి ప్రభాకర్ రాజు ఆధ్వర్యంలో 2000 మట్టి విగ్రహాలను పట్టణ వాసులకు ఉచితంగా పంపిణీ చేశారు.

## భక్తిశ్రద్ధలతో వినాయక చవితి పండుగను జరుపుకోవాలి

### - బిజెపి యువ నాయకుడు పసుపులేటి గోపి పిలుపు



బి.కొత్తకోట,మేజర్ న్యూస్: ప్రజలు భక్తిశ్రద్ధలతో వినాయక చవితి పర్వదినాన్ని జరుపుకోవాలని బి.కొత్తకోట పట్టణానికి చెందిన భారతీయ జనతా పార్టీ యువ నాయకుడు పసుపులేటి గోపి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మంగళవారం పసుపులేటి గోపి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి,సాంప్రదాయాలకు పర్వదినాలు నిదర్శనమన్నారు.భిన్నత్వం ఏకత్వమే భారతీయుల గొప్పతనమన్నారు. గతంలో బాలగంగాధర్ తిలక్ మహారాష్ట్రలో పెద్దఎత్తున గణేష్ ఉత్సవాలను నిర్వహించారని, అదేస్ఫూర్తితో అప్పటినుండి దేశమంతా గణేష్ ఉత్సవాలను జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు.గణేష్ ఉత్సవాలలో అన్నిమతాలవారు పాల్గొనడం మతసామరస్యానికి నిదర్శన మన్నారు.తంబళ్లపల్లి నియోజకవర్గం ప్రజలంతా ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు.



## ఎంపీడీవో కార్యాలయంలో లే-అవుట్ రెగ్యులరైజేషన్ అవగాహన సభ

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** అనధికార లేఅవుట్లపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ %ు% రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి కడప పట్టణాభివృద్ధి సంస్థ కుడ ఆధ్వర్యంలో టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ లిముక్కా రూపానంద రెడ్డి నేతృత్వంలో అనధికార లే-అవుట్లు మరియు ప్లాట్ల క్రమబద్ధీకరణపై ప్రజల అవగాహన సభ రైల్వే కోడూరులోని ఎంపీడీవో ఆఫీసు నందు జరిగింది. రూపానంద రెడ్డి మాట్లాడుతూ..” ప్రభుత్వం ఇష్యూ చేసిన జీవో ప్రకారం ఎర్రగులర్ లేఔట్స్ వేసిన బిల్డర్స్ అందరూ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవడం మంచిది అని ఇలా చేసుకోవడం వల్ల ప్రభుత్వం అందించే ఎన్నో రకాల సదుపాయాలు పొందడానికి మీరు అర్హులవుతారు. జీవో ప్రకారంగా అన్ని నిర్వహిస్తే మీకు లోన్స్ వంటి వసతులు రావడం సులభం అవుతుంది. ప్రభుత్వం ఇచ్చిన జీవోల ప్రకారం బిల్డర్ లందరూ నడుచుకోవాలి, భవిష్యత్తులో కట్టబోయే కొత్త లే అవుట్ ల కూడా ఈ రూల్స్ కచ్చితంగా వర్తిస్తాయి. వీటిని పాటించని వారిపై చర్యలు కూడా తీసుకోబడతాయి అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం అధికారులు, సచివాలయ సిబ్బంది, బిల్డర్స్, ఎన్డీఏ కూటమి నాయుకులు పాల్గొన్నారు.



**CHANGE OF NAME**

I, SYED ANUWARUDDIN (OLD NAME), R/O.1/87- B, NADIMI STREET, OBILI, PENAGALUR (M), ANNAMAYYA (DT), A.P., HEREBYCHANGED MYNAME AS SYED ANWARUDDIN (NEW NAME), S/O. SYED KAREEM.

## రాజంపేట జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో పాత బస్టాండ్‌లో జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో ధర్నా



**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం రాజంపేట పాత బస్టాండ్ లో జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. గతంలో ప్రతిపక్ష నేతగా ప్రచారంలో భాగంగా ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు రాజంపేట లో భారీ బహిరంగ సభలో రాజంపేటను ఎవరికి ఇబ్బంది లేకుండా జిల్లా కేంద్రం ప్రకటిస్తానని చెప్పి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. రాజంపేటలో భారీ బహిరంగ సభలో ఎక్కడైతే చెప్పారో అక్కడినుంచి ముఖ్యమంత్రివర్యులు నుంచి మేము అడుగుతున్నాం అయ్యా మీరు ఇద్దరు హామీ ఇవ్వడం జరిగింది సుమారు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు కాలం పూర్తయిపోయిందన్నారు.ఇప్పటి వరకు జిల్లా కేంద్రం గురించి గానీ ఉప సంఘం ముందు గానే రాజంపేటలోకి తీసినటువంటి దాఖలాలు లేదనీ, ప్రజలకు మీరు ఇచ్చినటువంటి హామీని నెరవేర్చమని వారు డిమాండ్ చేశారు.

# విశ్రాంత ఉపాధ్యాయుడు ఎరుకలప్ప మృతి

– సంతాపం తెలిపిన పలువురు ప్రముఖులు

**పెద్దమండ్యం,మేజర్‌న్యూస్ :** విశ్రాంత ఉపాధ్యాయుడు,మండలంలో అందరికీ సుపరిచితుడు ఎరుకులప్ప మంగళవారం వయోభారంతో మృతి చెందారు.ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ,వ్యాపార ప్రముఖులు సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా ఎంతో మందికి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేశారన్నారు.ఉపాధ్యాయుడిగా పదవీ విరమణ పొం దిన అనంతరం తెలుగుదేశం పార్టీలో చేరి క్రియాశీలకంగా వ్యవహరించారన్నారు.మండలంలో పార్టీ బలోపేతానికి ఆయన విశేష సేవలందించారని కొనియాడారు.అటు ఉపాధ్యాయుడుగా,ఇటు తెలుగుదేశం పార్టీ నాయకుడిగా మండల ప్రజలకు మంచి చేశారని,ఆయన మృతి తీరని లోటని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.కాగా ఎరుకలప్ప అంత్యక్రియలు బుధవారం పెద్దమండ్యంలో జరుగుతాయని వారి కుటుంబ సభ్యులు తెలిపారు.

## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల కళ్యాణ మండపాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్



**చిట్వేలి మేజర్ న్యూస్ :** వచ్చే నెల రెండవ తేదీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు కమిటీలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడంతో పాటు మంగళవారం, ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యేఅరవశ్రీధర్,నాయకులతోకలిసి పుట్టిన రోజు వేడుకలు జరిపే కళ్యాణ మండపాన్ని పరిశీలించారు. సభాధ్యక్షులుగా ఎమ్మెల్యేఅరవ శ్రీధర్, పాల్గొనున్నారు. ప్రత్యేక చొరవతో ఐదు మండలాల వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొనేలా ప్రజలకు సేవలు అందించే విధానాన్ని ఎమ్మెల్యే వివరించారు. ప్రత్యేక చొరవ చూపుతూ ఈ యొక్క వేడుకలు ప్రజలకు సేవలు అందించే విధంగాఉండాలనిఎమ్మెల్యేనాయకులకు సూచించారు. రాష్ట్ర జనసేన కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు

# చిట్వేల్ లోని ఎరువుల దుకాణాల తనిఖీలు

అన్ని సక్రమంగా ఉండాలి అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవు – వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్ని సక్రమంగా ఉండాలని అధిక ధరలకు ఎరువులు అమ్మితే మూల్యం చెల్లించుకోక తప్పదని వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్‌వెల్లడించారు.దుకాణాలను మంగళవారం, ఆకస్మికముగా విజిలేన్స్ టీం శ్రీ మురళీ కృష్ణ ,ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో అన్ని ఎరువులను, స్టాక్ రిజిస్టర్ లను, బిల్ బుక్స్ ని, గోడౌన్ లని తనిఖీ చేయడం జరిగింది... ఎవరు ఎరువులని అధిక ధరలకి అమ్మినా, నాణ్యత లని మరియు అనుమతి లేని ఎరువులని అమ్మినా, అక్రమంగా నిల్వ చేసినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు... ప్రతి దుకాణం లో సక్రమంగా అన్ని రిజిస్టర్లు, బిల్స్ నిర్వహించాలని ఆదేశించారు.. ఈ తనిఖీ లో మండల వ్యవసాయ అధికారి,, చిట్వేల్ జి సుధాకర్, విజిలేన్స్ కానిస్టేబుల్ టిప్పు సుల్తాన్, పాల్గొనడం జరిగింది.. మన గ్రోమోర్ సెంటర్, శ్రీ లక్ష్మి శ్రీనివాస ,పరస్పర సహకార సంఘము ఎరువుల దుకాణం,శ్రీ వెంకట సాయి, ఆగ్రో ట్రేడర్స్ షాప్స్ ని పరిశీలించడం జరిగింది.



# లారీకి పైకి కట్టెలు తెగుతున్న విద్యుత్ తీగలు

ఏమి పట్టనట్లు అధికారులు

**చిట్వేలి మేజర్‌న్యూస్ :** చిట్వేలి పట్టణంలో లారీలలో కర్రలు అధిక లోడు వేసుకొని కరెంటు స్తంభాలకు ఉన్న వైర్లను తెంచుకుంటూ పోతున్నాయని ఎవరు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని చిట్వేలి పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం, కొత్త బస్టాండ్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు రోడ్డు ఇరువైపులా విద్యుత్ స్తంభాల నుండి ప్రజలు విద్యుత్ వైర్ల ద్వారా ఇంటికి విద్యుత్ సరఫరా అవుతుంది. రాత్రిపూట పగలు తేడా లేకుండా అధిక లోడుతో లారీలు తిరగడంతో ఎప్పుడు ఏ వైరు తెగిపోతుందోనని బాధపడాల్సి వస్తుందని రాత్రిపూట మరి విద్యుత్ తీగ తెగిపోతే ఎవరికైనా ప్రమాదం జరిగితే దానికి కారకులు ఎవరని చిట్వేలి పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధిక లోడు వేసుకుని కట్టెలు వెళుతుంటే వాటిని అరికట్టాల్సిన అధికారులు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపించారు. ఇక రాబోయేది వర్షాకాలం పొరపాటున విద్యుత్ తీగ తగిలి కింద పడితే వర్షం పడడం వలన కింద తేమశాతం ఉండడం వలన ఎవరికైనా కరెంటు షాక్ కొడితే ఆ ప్రాణానికి ఎవరు బాధ్యత తీసుకుంటారని పట్టణ ప్రజలు ఆవేదన తెలుపుతున్నారు. అటు విద్యుత్ తీగలను పైకి లాగి కట్టడమా లేకపోతే అధికలోడు వేసుకుని వస్తున్న



లారీలను ఆపడమా ఏదో ఒక నిర్ణయాన్ని తీసుకొని ప్రజల ప్రాణాలను కాపాడాలని రాబోవు వర్షాలను దృష్టిలో పెట్టుకొని అధికారులను వేడుకుంటున్నామని చిట్వేలి ప్రజలు కోరుతున్నారు.

# మట్టి వినాయకుడిని పూజిస్తాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

నేటి దినపత్రిక సూర్య ఇంచార్జి కిరణ్ కుమార్



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరునియోజకవర్గంలో రాబోవు వినాయక చవితి పండుగను మట్టి వినాయకులతో పూజిస్తాం పర్యావరణాన్ని కాపాడుకుంటాం. ఎందువలనంటే భావితరాలను కాపాడుకోవాలంటే పర్యావరణాన్ని కాలుష్యం కాకుండా మన యొక్క బాధ్యత ఇది ప్రతి ఒక్కరూ పాటిస్తే బాగుంటుంది. రైల్వేకోడూరు నేటి దినపత్రిక సూర్య నియోజకవర్గ ఇంచార్జ్ కిరణ్ కుమార్ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## 75 శాతం రాయితీతో పశుగ్రాస విత్తనాలు పంపిణీ

– పశువైద్యులు డాక్టర్ ఉస్మాన్ వెల్లడి



**పెద్దమండ్యం,మేజర్‌న్యూస్ :** రైతులకు 75 శాతం రాయితీతో పశుగ్రాస విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు పశువైద్యులు డాక్టర్ ఉస్మాన్ పేర్కొన్నారు. మంగళవారం కోటకాడపల్లిలో కూటమి నాయకులతో కలిసి రైతులకు సబ్సిడీ పశుగ్రాస విత్తనాలను పంపిణీ చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి 9 టన్నుల మొక్కజొన్న మంజూరయిందని,ఇవి పశువైద్యశాలలో అందుబాటులో ఉన్నాయన్నారు.కావాల్సిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.అనంతరం టిడిపి పెద్దమండ్యం మండల అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ మాట్లాడుతూ పాడిపరిశ్రమ, పాడి రైతులకు కూటమి ప్రభుత్వం చేదోడు,వాదోడుగా ఉంటోందన్నారు.సబ్సిడీతో జొన్నలు,మొక్కజొన్న గడ్డి విత్తనాలు సరఫరా చేస్తోందన్నారు.అదేవిధంగా సబ్సిడీతో యంత్రాలకు అందజేస్తోందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకుడు బిక్కా మధుకర్ యాదవ్, కార్యకర్తలు,ప్రభాకరరెడ్డి,రెడ్డి శేఖరరెడ్డి,నాగయ్య,గోపాల్ రైతులు పాల్గొన్నారు.

# హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

– సహకరించిన అన్నం ప్రదీపుకు ఘనసన్మానం

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణం ముఖ్య కేంద్రంగా సేవా కార్యక్రమాలతో ఆధ్యాత్మికను పెంచుతూ మత సామరస్యంతో హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో 500 మట్టి వినాయక ప్రతిమలు,500 మొక్కలు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలతో పాటు ఆనవాయితీగా ప్రతి సంవత్సరం మట్టి వినాయకుల ప్రతిమలు మరియు మొక్కలు పంపిణీ చేస్తూనే,వారు పంపిణీ చేసిన మట్టి వినాయకుడిని పూలకుండీలోనే నిమజ్జనం చేయాలని ప్రజలను కోరారు.ఈ వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమం గత 12 ఏళ్లుగా నిర్విరామంగా చేస్తున్నామన్నారు.హిందూ,ముస్లింలు సోదరభావంతో వినాయక చవితిని జరుపుకుని మతసామరస్యాన్ని చాటాలని పిలుపనిచ్చారు.ఇందుకు సహకరించిన అన్నం ప్రదీప్ ను దుశ్శాలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు అన్నం ప్రదీప్,కమ్మల ఆనంద్,ఫణి గౌతమ్ శర్మ,గంగాధర్, షాహేద్, సికిందర్, నవీన్,సమీర్,అమీన్,రెడ్డి ప్రసాద్,దినేష్ తదితరులు పాల్గొన్నారు.



# ముస్తాబ్ అవుతున్న వినాయకుని మండపాలు

### జోరు అందుకున్న వినాయక చిన్న విగ్రహాల విక్రయాలు - పండ్లు పూలు కొండెక్కిన ధరలు





**చిట్వేలి, మేజర్ న్యూస్ :** చిట్వేలి మండల వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ విగ్రహాల ఏర్పాట్లకు మండపాలు ముస్తాబ్ అవుతున్నాయి. వినాయక చవితిని పురస్కరించుకుని మంగళవారం, మండల వ్యాప్తంగా ఉన్న 21 గ్రామపంచాయతీలో వాడవాడలో కొలువు తీరపోతున్న వినాయకుని భారీ విగ్రహాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. మరోవైపు అనుమతులు తప్పనిసరి అని పోలీసులు హెచ్చరిస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసులుగట్టిఏర్పాట్లుఒకవైపు చేస్తున్నారు. సమస్యాత్మక ప్రాంతాలను ముందస్తుగానే పోలీసులు ఆ గ్రామాలపై దృష్టి పెట్టారు. ఇవన్నీ ఇలా ఉండగా భారీ విగ్రహాలు మండపానికి చేరుకునే సమయానికి భారీ క్రేన్ వాహనంతో భారీ విగ్రహాలను మండపానికి చేర్చేందుకు సన్నాహాలు మొదలుపెట్టారు. వినాయక నవరాత్రులు తొమ్మిది రోజులు మాత్రమే శాస్త్రీయపద్ధంగా జరుపుకోవాలని గ్రహణ సందర్భంగా తొమ్మిది రోజులు పైబడి విగ్రహాలు పెట్టకూడదని పండితులు ఒకవైపు చెబుతున్నారు. చూద్దాం ఈ ఏడాది తొమ్మిది రోజులు భక్తిశ్రద్ధలతో ఆయా గ్రామాలలో వినాయక చవితి జరుపుకుంటా రో లేదా అన్నది వేచి చూడాల్సి వస్తుంది. మరోవైపు స్వామివారి పూజకు పూలు పండ్లు కొందామనుకుంటే ధరలు ఆకాశాన్ని ఉంటాయని ఏమి కొనాలి ఏమి పూజచేయాలనిప్రజలేదుకాణం వద్ద చర్చించుకునే పరిస్థితి ఏర్పడింది. ప్రజలంతా అలా అంటుంటే వ్యాపారస్తులు మాత్రం పేరుకు వినాయక చవితి కానీ అంతగా వ్యాపారాలు లేవని అధిక ధరలుపెరగడంవలన ధరలుఅలా ఏర్పడ్డాయని వ్యాపారస్తులంటు న్నారు. గత ఏడాది కన్నా పాత బస్టాండ్ లో దుకాణం దుకాణం వద్ద వినాయకుని చిన్న విగ్రహాలను అమ్మకానికి భారీగా ఏర్పాటు చేశారు. మరికొందరు మట్టి వినాయకుని బొమ్మలు తయారుచేసి వినాయక చవితి తెల్లవారు జామున నుండే అప్పటికప్పుడు తయారు చేసి అమ్మకానికి ఇంటి వద్దకే వచ్చి అమ్మకాలు చేస్తారు. ప్రశాంతమైన వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ఒక వైపు పోలీసులు తెలియజేస్తున్నారు.

# వినాయక మండపాల దగ్గర అవాంఛనీయ సంఘటనలు జరిగితే కఠిన చర్యలు తప్పవు

### పిస్ కమిటీ సమావేశంలో వెల్లడించిన సి ఐ వరప్రసాద్



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండలం పోలీస్ స్టేషన్ లో నందు వినాయక చవితి పురస్కరించుకొని వినాయక విగ్రహాలు ఏర్పాటు చేస్తున్న వినాయక పీస్ కమిటీ సభ్యులతో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు సిఐ వరప్రసాద్ సకాహారంతో సుండుపల్లి ఎస్సై ముత్యాల ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సి ఐ వరప్రసాద్ మాట్లాడుతూ విగ్రహాలు ఏర్పాటు చేసే సమయంలో వాహనాలకు ఇబ్బంది లేకుండా చూసుకొని ఏర్పాటు చేయాలని అలాగే విగ్రహాల వద్ద ఎటువంటి సంఘటనలు జరిగిన ఉపేక్షించేది లేదని అటువంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ప్రతి విగ్రహం ఏర్పాటు దగ్గర అసాంఘిక కార్యక్రమాలు చేపట్టకూడదని ఏదన్నా సమస్యలుంటే పోలీసు వారికి తెలియజేయాలని తెలిపారు.అలాగే విగ్రహాల వద్ద వీలైనంతవరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలని అంతేకాకుండా 50 పేజీల నోట్స్ పుస్తకాన్ని ను ఏర్పాటు చేస్తే ప్రతిరోజు పోలీస్ అధికారి వచ్చి తనిఖీ చేస్తారని తెలిపారు. నిమజ్జన సమయంలో ముందుగా నిర్ణయించిన ప్రాంతంలోని నిమజ్జనం చేసే విధంగా చూడాలని మార్పులు చేర్పులు ఉంటే సుంటుపల్లి ఎస్ఐ ని సంప్రదించాలని తెలిపారు. భానుచంచా పేలుచేసమయంలోప్రజలపైకివెళ్లకుండాతగును జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే విగ్రహ నిమజ్జన సమయంలో ఇలాంటి డ్యాన్లను కూడా అనుముదించేది లేదని ఒకవేళ మీరు ప్రయత్నించిన ఆ ప్రయత్నం విఫలంఅవుతుందని అప్పుడు మీరే అవమానం పొందుతారు అని తెలిపారు. అలాగే ప్రభుత్వం ఉచిత విద్యుత్ నాయక మండపాలకు అందిస్తుందని దీనిని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో సంప్రదించి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని అలాగే నిమజ్జన సమయంలో వినాయక విగ్రహాన్ని తీసుకొని వెళ్లే వాహనం రికార్డులనుకచ్చితంగాసక్రమంగాఉండేటట్లుచూసుకోవాలని తెలిపారు. అలాగే ఉదయం విగ్రహాల దగ్గర ఐదు గంటల నుండి మైక్ ను ఏర్పాటు చేసుకోవచ్చని అది కూడా అధిక ధ్వని శబ్దం లేకుండా చూసుకోవాలని తెలియజేశారు. పైవిషయాలను పాటించిన వారికి కఠిన చర్యలు తప్పవని వారి పైన కేసులు నమోదు చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సై ముత్యాల శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది, మహిళపోలీసులు,విగ్రహఉత్సవకమిటీసభ్యులుతదితరులు పాల్గొన్నారు

# మధ్యాహ్న భోజనంపై సంతృప్తి, టిడిపి నేతలు

### టిడిపి మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నూతన విధానంతో డొక్కా సీతమ్మ నామకరణంతో విద్యార్థులకు ప్రభుత్వ, పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ జగన్మోహన్ రాజు ఆదేశాలతో మంగళవారం సిద్దవటం టిడిపి మండల అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి అధ్యక్షతన మండలంలోని వెంకటేశ్వరపురం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మంగళవారం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం పై సంతృప్తి వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మంగళవారం మండల టిడిపి అధ్యక్షులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు మధ్యాహ్న భోజనం కడుపు నిండా తింటున్నారని గత ప్రభుత్వంలో విద్యార్థులకు అందించిన బియ్యం నాణ్యత లోపం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బందిపడే వారిని కూటమి ప్రభుత్వంలో మెరుగైన సన్న బియ్యం అందించడంతో వంట ఏజెన్సీ వారికి కూడా ఇబ్బందులు లేకుండా రుచికరమైన భోజనం అందిస్తున్నారని రాష్ట్ర ప్రజలకు చెప్పిన వాగ్దానాల ప్రకారం ప్రతి ఒక్కటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలుచేసి ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోతున్నారని విద్యార్థులు కడుపునిండా అన్నం తినడంతో వారి తల్లిదండ్రులు ఆనందంగా ఉన్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ సయ్యద్ జవహర్ భాష రాజంపేట నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు డాక్టర్ వీరభద్రుడు, ఉపాధ్యాయులు,హరి, తదితరులు పాల్గొన్నారు



# ఏజే వైద్యశాలలో ఉచిత వైద్యచికిత్సలకు విశేష స్పందన



**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు లోని పంచాయతీ కార్యాలయం ఎదుట మల్లెల గ్రౌండ్ వీధిలోఉన్న ఏజే వైద్యశాలలో మంగళవారం జరిగిన ఉచిత చికిత్సలకు విశేష స్పందన వచ్చింది. నడుము నొప్పి మోకాళ్ళ నొప్పి కీళ్లనొప్పి భుజము నరాల నొప్పి దగ్గు జలుబు విరోచనాలు రక్తహీనత తలనొప్పి పక్షపాతం మూర్ఛ మలేరియా పచ్చకామెర్లు షుగరు హైబీపీ గుండె కిడ్నీ సమస్యలకు సంబంధించి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.మొత్తం 110 మంది రోగులు పరీక్ష చేయించుకున్నారు. డాక్టర్లు ఎస్ కే అలీమ్, డి జర్నీ ఫర్ వైద్య సేవలు నిర్వహించారు. ఈ వైద్యశాలను సుమారుఆరునెలలకుమునుపు ప్రారంభించారు.వారిద్దరిహస్తవాసినాణ్యమైన మందులు ఇస్తుండటంతో దినదినానికి రోగుల సంఖ్య పెరుగుతూ వచ్చింది. ఇతర వైద్యశాల కంటే ఈ వైద్యశాలలో ఫీజులు చాలా తక్కువగా ఉండడంతో రోగుల ఆదరణ పెరుగుతున్నది.

# మాధవరంలో ఘనంగా నారా లోకేష్ వివాహ వేడుకలు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** తెలుగుదేశంపార్టీజాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, నారాలోకేష్,నారాబ్రాహ్మణి వివాహ వేడుకలు ఘనంగాజరిగాయిమండలంలోని మాధవరం -1 గ్రామంలోని ముస్లిం మైనారిటీ నియోజకవర్గ అధ్యక్షులు డాక్టర్ వీరభద్రుడు స్వగృహంలో మంగళవారం రాష్ట్ర మంత్రి నారా లోకేష్, బ్రాహ్మణి , వివాహ వేడుకలు సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు మోహన్ రెడ్డి అధ్యక్షతన భారీగా కేక్ కట్ చేసివేడుకలుజరుపుకున్నారుఈ సందర్భంగా టిడిపి అధ్యక్షులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు నారా లోకేష్‌కు రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడుతున్న ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు మాజీ మార్కెట్ చైర్మన్ సయ్యద్ జవహర్ భాష మాట్లాడుతూ కార్యకర్తలను అన్ని విధాలుగా ఆదుకుంటున్న రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భగవంతుని కోరుకుంటున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో మండలటిడిపిఅధ్యక్షులు మోహన్‌రెడ్డి,నియోజకవర్గముస్లింమైనార్టీ అధ్యక్షులు డాక్టర్ వీరభద్రుడు మాజీ మార్కెట్ చైర్మన్‌సయ్యద్ జవహర్ భాష, హరి, వినోద్, బత్తెన వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యూష హైస్కూల్‌లో ఘనంగా బొజ్జ గణపయ్య ముందస్తు వేడుకలు

**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** శ్రీ ప్రత్యూష హైస్కూల్ పుల్లంపేట నందు వినాయక చవితి సందర్భంగా ఘనంగా ముందస్తు వేడుకలునిర్వహించారు. ఈవేడుకల్లో భాగంగా పిల్లలు మట్టి వినాయక ప్రతిమలను తమ సొంతంగా చేసుకొని వచ్చారు. స్కూల్లో ప్రతిష్టించిన వినాకమయ్యకు అనేక రకాల పిండి వంటకాలను పూలు పత్రాలను పెట్టి అలంకరించారు. వినాయక చవితి యొక్క విశిష్టతను ఉపాధ్యాయులు పిల్లలకు వివరించారు. పిల్లలు తమ పుస్తకాలను దేవుని ప్రతిమ వద్ద ఉంచి బాగా చదువు రావాలని బొజ్జ గణపయ్యను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజశేఖర్ ఇన్చార్జిలురాధ,రవీంద్రబాబు,సుబ్బ నరసింహులుఉపాధ్యాయులు వాసు, గంగా, సురేష్, బాబి, మౌనిక, క్రిష్ణ, రెహమాన్, నాగలక్ష్మి, మహబూబ్బి, సరళమ్మ, రహిమాన్, రెడ్డమ్మ, రజిని, ప్రవీణ, నీలవేణి, దివ్య, శ్రావణి మొదలగు వారు పాల్గొన్నారు.



# కలికిరిలో 15 వినాయక విగ్రహాలు వితరణ



– భక్తి భావం, సేవాగుణం, అలవర్చుకున్న సిబ్బాల దినకర్ గౌడ్

**కలికిరి మేజర్‌న్యూస్:** వినాయక చవితిపండుగ ను పురస్కరించుకొని కలికిరి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోగల అండే కురువ పల్లికి చెందిన సిబ్బాల దినకర్ గౌడ్ అను యువ నాయకుడు సుమారు 6 లక్షల విలువ చేసే15 వినాయక విగ్రహాలను ఉచితంగా వితరణ చేయడం జరిగింది.మంగళవారం స్థానిక సాయిబాబా ఆలయం ముందర సహకార బ్యాంకు చైర్మన్ నల్లారి చంద్ర కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు నల్లారి లక్ష్మీకర్ రెడ్డి, అధ్యక్షతన 15 గ్రామా లకు 15 విగ్రహాలు వితరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సహకార బ్యాంకు చైర్మన్ మాట్లాడుతూ అందరిలో భక్తి భావం ఉంటుంది, కొందరిలో సేవా గుణం ఉంటుంది, అందులో ఒకడే సిబ్బాల దినకర్ గౌడ్ అని, గత సంవత్సరం కూడా వినాయక చవితికి విగ్రహాలు వితరణ చేయడం,రంజాన్ సందర్భంగా ముస్లిం మైనార్టీలకు మసీదులకు ఉచితంగా నగదు బహుకరణ చేయడం,మహానాడు సభకు ఉచితంగా బస్సులు సరఫరా చేయడం, వంటి కార్యక్రమాలు ఎన్నో చేశారని కొనియాడారు. మండల అధ్యక్షుడు నిజాముద్దీన్ మాట్లాడుతూ అతి తక్కువ వయసు లోనే సేవాగుణంఅలవర్చుకున్నయువనాయకుడు అని కులాలకు అతీతంగా సేవలనుఅలవర్చుకున్నాడని అందుకు నిదర్శనమే ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా మసీదులకు నగదును సహాయంచేయడమని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మాలతీ మాట్లాడుతూ డబ్బు సంపాదించడం కన్నా సేవాగుణం, భక్తి భావం తక్కువ వయసులో అలవర్చుకోవడం శుభసూచకమని తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బాల దినకర్ గౌడ్ మాట్లాడుతూ పదిమందికి భక్తి భావంతోసేవచేసేగుణం,సద్బుద్ధిభగవంతుడునాకు ప్రసాదించినందుకు నాకు ఎంతో ఆనందంగా ఉందని మీ అందరి ఆశీస్సులు సహకారం ఉంటే మరింత మందికి సహాయం చేస్తానని,చ భగవంతుడు నాకు ఆ అవకాశం కల్పించాలని కోరుకుంటున్నానని ఈ సందర్భంగా తెలియజేశారు.మండలంలోనిప్రజలకుశ్రేయోభిలాషులకు అభిమానులకు పార్టీ పెద్దలకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నిజాముద్దీన్, సహకార బ్యాంకు చైర్మన్ నల్లారి చంద్ర కుమార్ రెడ్డి సీనియర్ నాయకులు నల్లారి లక్ష్మీకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మాలతి, రాజంపేట పార్లమెంట్ కురబ కన్వీనర్ జనార్దన్ గౌడ్, సీఐ అనిల్ కుమార్, నాయకులు మల్ రెడ్డి, నాగభూషణ్ రెడ్డి, వెంకట్ రెడ్డి,వెంకట్ నారాయణ రెడ్డి, శేఖర్, అఫ్రోజ్, కలికిరి మండల కురబ సంఘం అధ్యక్షుడు వినాయకం లక్ష్మమ్మయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవత్వానికి నిలువెత్తు ప్రతిరూపం మదర్ థెరిస్సా

– చైతన్య సంస్థలో ఘనంగా థెరిస్సా జయంతి వేడుకలు




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మానవత్వానికి నిలువెత్తు ప్రతిరూపం మదర్ థెరిస్సా అని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థల జనరల్ సెక్రటరీ ఏ.కవితారాణి అన్నారు.మంగళవారం మదర్ థెరిసా 115వ జయంతి వేడుకలను సంస్థ నందు ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కవితారాణి మాట్లాడుతూ ప్రతి మనిషికి మరణం ఉంటుంది గానీ,మానవత్వానికి మరణం ఉండదన్నారు.ఆ మానవత్వమే మన మదర్ థెరీసా అని,ఆమె ఎప్పుడూ మనలాంటి ఎంతోమందికి స్ఫూర్తిదాయకమన్నారు.ఎంతోమంది పేదవారి ఆకలి తీర్చి,విద్యాబుద్ధులు నేర్పి ప్రపంచమే మెచ్చిన అమ్మగా కీర్తి గడించారన్నారు.వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ మాట్లాడుతూ ఓపిక, సహనం,వినయం,విధేయత,నిజాయితీ,నిబద్ధత కలిగిన జీవితాన్ని అనుసరించాలని,ఇవన్నీ కలగలిసిన ఏకైక వ్యక్తి మదర్ థెరిసా అన్నారు.గత22 ఏళ్లుగా సేవా మార్గంలో నడుస్తున్న చైతన్య స్వచ్ఛంద సేవాసంస్థకుమదర్‌థెరిస్సాస్ఫూర్తిఅన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్‌జివిఎస్‌బాబు,కోశాధికారిపట్నంగిరిజమ్మాల్ ,ఎగ్జిక్యూటివ్‌డైరెక్టర్ ఏ.కృష్ణచరణ్,ఉపాధ్యాయులు,విద్యార్థులు,వృద్ధులు పాల్గొన్నారు

# మిట్స్ విద్యార్థులకు మట్టి వినాయక విగ్రహాల తయారీ పోటీలు



– ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలోని మిట్స్ సోషల్ రెస్పాన్సిబుల్ క్లబ్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ ప్రాంగణంలో వినాయక చవితి సందర్భంగా మంగళవారం మట్టి వినాయక విగ్రహాల తయారీ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ వినాయక చవితి హిందువులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ అని,కానీ ఇటీవలి కాలంలో రసాయనాలను ఉపయోగించి తయారయ్యే విగ్రహాలు పర్యావరణానికి తీవ్ర హాని కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.అవి నీటిని,వాతావరణాన్ని కలుషితం చేస్తాయని,అందువల్ల ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుడినే పూజించాలన్నారు.మట్టి వినాయకుడిని పూజించడం అంటే ప్రకృతిని పూజించటమేనని,మట్టి మనకు జీవనాధారం కాబట్టి దానిని పూజించడం మనకీ,పర్యావరణానికీ మేలు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.పర్యావరణాన్ని ప్రేమించే వినాయకుడు కూడా మట్టితో చేసిన విగ్రహాలనే ఇష్టపడతాడని పేర్కొన్నారు.విద్యార్థులు తయారు చేసిన మట్టి విగ్రహాలను పరిశీలించిన అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ రెడ్డి హేమంత్,శాయిాజ్‌అహమ్మద్,గణితశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ రమేష్ రెడ్డి,ఈఈఈవిభాగాధిపతిడాక్టర్‌పవన్‌కుమార్‌తదితరులు పాల్గొన్నారు.

# సాగు భూమి గోరంత...ఆక్రమణ కొండంత...ఏమిటి ఈ వింత

**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట చెరువులో 1529/1 సర్వే నెంబరులో4ఎకరముల48సెంట్లు.భూమిచెరువు తొట్టిలోకి లీనమైంది. కానీ అక్కడ భూ యజమానికి ఉండే భూమి.1 ఎకరం 90 సెంట్లు మాత్రమేకానీఅతనుతన భూమి కాకుండా చెరువు తొట్టికి సంబంధించి 4 నాలుగు ఎకరాల 48 సెంట్లు తయారు చేయించి పెట్టుకున్నాడు. అది ఎలా సాధ్యం. అతని భూమి 1 ఎకరం 90 సెంట్లు ఎక్కడ అతను చదును చేయించిన భూమి 4 ఎకరాల 48 సెంట్లకు తేడా తెలియదా ఎందుకిలా జరిగింది అని ఒంటిమిట్ట తహసిల్దార్ దామోదర్ రెడ్డి భూ యజమానిని అడగగా పొరపాటు అయిందని తప్పించుకున్నాడు. అదే తహసిల్దార్‌దృష్టికిరాకపోయినచో కబ్జాకు గురయ్యేదే కదా. ఇంకోసారి ఒంటిమిట్ట చెరువు భూమిని ఎవరైనా ఆక్రమణకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని తహసిల్దార్ దామోదర్ రెడ్డి సూర్యతో అన్నారు.



# నిరక్షరాసులను అక్షరాసులుగా చేయడమే ఉల్లాస్ లక్ష్యం: ఎంపీడీవో జయశ్రీ




**పుల్లంపేట, మేజర్ న్యూస్ :** పుల్లంపేట ఎంపీడీవోకార్యాలయంలోఅక్షర ఆంధ్ర ఉల్లాస్ఒకరోజుశిక్షణాకార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో జయశ్రీ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందంజ వేస్తున్నప్పటికీ చదువు లోపం కాకూడదని మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద అడ్డంకిగా మారిందని మనమందరం కలిసి నిరక్షరాసులకు రాయడం చదవడం నేర్పడమే కాక డిజిటల్ లావాదేవీలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఎంఈఓ నాగతిరుమలరావు మాట్లాడుతూ వయోజన విద్యాశాఖ ఉల్లాస్ పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందని, ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల మహిళలను అక్షరాసులుగా తీర్చిదిద్దేందుకు అందరం కలసి పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఈఓ చక్రధర్, ఏవో శ్రీధర్ రెడ్డి, ఈవోపీఆర్డీ ముత్తయ్య, ఏపీఎం సుబ్బలక్ష్మి, ఏపీవో శ్రీనివాసులు, సీసీలు, ఉపాధి హామీ సిబ్బంది మహిళా పొదుపు సంఘాల సభ్యులు, అనిమేటర్లు పాల్గొన్నారు.

# చమర్తిని ఘనంగా సన్మానించిన మాధవరం టిడిపి నాయకులు



**సిద్దవటం మేజర్‌న్యూస్:** రాజంపేట నియో జకవర్గ టిడిపి ఇన్చార్జ చమర్తిజగన్మోహన్‌రాజును మర్యాదపూర్వకంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం రాజంపేటనందుకలిసి శాలువాతోసత్కరించి, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన మాధవరం టిడిపి నాయకులు. సిద్దవటం మండల టీడీపీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ దశరథ రామానాయుడు తో కలిసి సిద్ధవటం మండలంమాధవరం 1 గ్రామం లోని టిడిపి నాయకులు నియో జకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు డాక్టర్ నాగూరు వీరభద్రుడు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు బొడిచర్ల వెంకటరత్నం,గ్రామకమిటీ ప్రధాన కార్యదర్శి హరి ప్రసాద్, యూత్ లీడర్ మురళి రాయల్ కేఫ్ వాలా ఉప్పల వెంకటేష్ మరియు వారి సతీమణి తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా మట్టి గణపతి బొమ్మలు పంపిణీ



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా మట్టి గణపతులే మహాగణపతు లను చాటుతూ మంగళవారం ఉదయం రాజంపేట పట్టణం సాయి నగర్ కు చెందిన సుంకర సుబ్బరాయుడు, లక్ష్మీదేవి దంపతులు, మన్నూరుకు చెందిన గంగనపల్లి వెంకటరమణ, హైమావతి దంపతులు మట్టి గణపతులను ఉచితంగా పంచిపెట్టారు.పట్టణంలోని సాయి నగర్లో గల సాయిబాబా గుడి వద్ద సుంకర సుబ్బరాయుడు, మన్నూరులోని మెయిన్ రోడ్డులో గల శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో గంగనపల్లి వెంకటరమణలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వినాయక చవితి పర్వదినం సందర్భంగా వారు గత కొన్నేళ్ళుగా పట్టణంలో మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ప్రతి ఒక్కరిలో పర్యావరణ స్పృహ కలిగించా లన్నదే తమ ధ్యేయమని పర్యావరణాన్ని కాపాడుట కేవలం వ్యక్తి ధర్మమే కాదు... కుటుంబ సమాజ ధర్మం కూడా అని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. రసాయ నాలతో తయారుచేసిన బొమ్మలను ఉపయోగించడం ద్వారా పర్యావరణానికి హాని కలుగుతుందని, తద్వారా మనిషి మనుగడకు ముప్పు ఏర్పడుతుందని వారు చెప్పారు. ప్రతి ఒక్కరిలోమార్పురావడంద్వారానే పర్యావరణాన్నిపరిరక్షించుకోగలమనివారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుంకర సురేష్, యశోదా దేవి, మల్లెల చిన్న నరసింహులు, సుబ్బలక్ష్మమ్మ, మానవత సేవా సమితి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల్ నాయుడు, నందకిషోర్ గౌడ్, గోపాల్, నాగేశ్వరరావు, హరిత, సువర్ణ, విజయ, గంగనపల్లి జగతి, జాగృతి, మన్నూరుకు చెందిన పలువురు యువకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సుకు తప్పిన పెను ప్రమాదం..




**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని పాత ములకలచెరువు బస్ స్టాప్ సమీపంలోమంగళవారం గూడుపల్లి నుంచి ములకలచెరువుకు వస్తున్న మదనపల్లి 1డిపోకు చెందిన ఆర్టీసీ బస్సుకు అకస్మాత్తుగా చాసి విరగడంతో డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి బస్సును నియంత్రణలోకి తీసుకుని పక్కకు ఆపడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో బస్సులో ఉన్న సుమారు 30 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే డిపో సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని బస్సుకు మరమ్మత్తులు చేపట్టారు.

## బార్ లైసెన్స్ దరఖాస్తుల గడువు ఆగస్టు 29 వరకు పోడిగింపు



**పీలేరు మేజర్‌న్యూస్ :** బార్ లైసెన్స్ దరఖాస్తులగడువుఆగస్టు29సాయంత్రం 6 గంటల వరకు పొడిగింపు చేశారనిఎక్సైజ్ కమీషనర్ నిశాంత్ కుమార్ తెలిపారు. లాటరీ డ్రా ఆగస్టు 30 ఉదయం 8 గంటలకు నిర్వ హణనిశాంత్ కుమార్ వినాయక చవితి, బ్యాంకు సెలవుల దృష్ట్యాగడువుపొడిగింపుకమీషనర్ నిరంతం వర్షాలు,వరదలకారణంగాదరఖాస్తుల సమర్పణ లోఇబ్బందులుకారణంగాసవరణ షెడ్యూల్ విడుదలచేసినఎక్సైజ్‌శాఖఅధికారులు తెలిపారు.

## అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్ష రేసులో కోడూరు వాసి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు పట్టణానికిచెందిన మాజీ పార్లమెంటు సభ్యులు మాజీ కేంద్రమంత్రి పోతురాజు పార్థసారథి మనవడు మాజీ శాసనమండలి సభ్యులు బత్యాల చెంగల్ రాయుడు అల్లుడు సీనియర్ తెలుగుదేశం నాయకులు పోతురాజు నవీన్ కుమార్‌నిన్నరాయచోటిలోజరిగిన తెలుగుదేశం పార్టీ అధ్యక్ష ఎన్నిక కోసం తనను పరిశీలించాలని వినతిపత్రం అందజేయడం జరిగింది.

## షేక్ ముదాం రఫీ నవాబ్ హరిజనవాడకు వినాయక విగ్రహం విరాళం

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్** : అన్నమయజిల్లా ఓబుల వారిపల్లి మండలం వై కోట గ్రామం గ్రామంకు చెందిన ముస్లిమ్స్ వీధికి చెందిన షేక్ ముదాం రజాక్ పెద్ద కుమారుడు షేక్ ముదాం రఫీ నవాబ్ మరియు వారి తమ్ముళ్లు కలసి అదే గ్రామానుకి చెందిన హరిజనవాడ వాడికి కులామతలకి అతింతంగా వినాయక చవితికి 8అడుగులా వినాయక విగ్రహం ను విరాళం గా ఇచ్చారు. అంతేకాకుండా ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఎలాంటి గల్లాటలు లేకుండా మతపరమైన ప్రతి ఒక్క పండగను అందరూ కలిసికట్టుగా జరుపుకుంటే ఎలాంటి గలాటాలకు చోటు ఉండదని ఆయన తెలియజేశారు. కలిసి ఉంటే కలదు సుఖము .





## ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి పండుగను జరుపుకోవాలి

ప్రజలకు ఇబ్బంది లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలి – పీస్ కమిటీ సమావేశంలో మదనపల్లి డీఎస్పీ మహేంద్ర స్పష్టం





**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** వినాయక చవితి వేడుకల్లో నిర్వాహకులు తగుజాగ్రత్తలు తీసుకోవాలని మదనపల్లి డీఎస్పీ మహేంద్ర స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక శ్రీకృష్ణ కళ్యాణ మండపంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఎస్. మహేంద్ర మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉత్సవ విగ్రహలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిబంధనలు ప్రకారమే ఉత్సవ నిర్వాహకులు నిమర్జనం నిర్వహించాలని పేర్కొన్నారు. అలాగే మండపాల వద్ద, ఊరేగింపు సమయంలో డీజే పాటలు,రాజకీయ పార్టీ పాటలు నిషేధమని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే కేసులతోపాటు వాహనాలు సిజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా సమస్యల పరిష్కారం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామని ఏదేని సమస్య వున్నా సమాచారం అందిస్తే వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నిమర్జనం ప్రారంభమైయ్యే ముందు రూట్ నిర్ణయించి,సమయ పాలన ప్రకారం,ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా ఊరేగింపు పూర్తి చేయాలని సూచించారు. పట్టణంలో నిమర్జనం చేసే ప్రాంతాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని తెలిపారు. వినాయక మండపాల వద్ద శబ్ద కాలుష్యం ఎక్కువగా ఉండకూడదని,రాత్రి 10 గంటల తర్వాత పాటలు పెట్టకూడదన్నారు. గణపతి మండపాల్లో ఐదు అడుగుల కంటే ఎక్కువ ఎత్తు కలిగిన విగ్రహాలు ఉంటే తప్పనిసరిగా సీసీ కెమెరాలుఏర్పాటుచేసుకోవాలని,రాత్రి సమయంలో నిర్వాహకులు అందుబాటులో ఉండాలన్నారు. నిమజ్జనం రోజు చెరువులు వద్ద ఈతరాని వారిని, చిన్న పిల్లలవిషయంలోనూచాలాజాగ్రత్తలు పాటించాలని తెలిపారు. టూటౌన్ సిఐ రాజారెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి పండుగను పరమత సహనంతో భక్తిశ్రద్ధల మధ్య ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలనితెలిపారు. ప్రశాంతతకుభంగం కలగకుండా ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా కరెంట్ విషయంలో జాగ్రత్తలు పాటిస్తూ ఆధ్యాత్మిక వాతావరణంలో వేడుకలు జరగాల న్నారు. ట్రాఫిక్ సీఐ గురునాథ్ మాట్లాడుతూ పట్టణంలో రోడ్లు చిన్నవిగాఉండటం రద్దీ ఎక్కువ కావడంతో తరచూ ట్రాఫిక్ సమస్య వస్తుందని కావున పండగల సమయంలోట్రాఫిక్‌నియమాలుపాటిస్తూ సహకరించాలని కోరారు. చిన్న అవసరాలకు కూడా రోడ్లపై వాహనాలనుఆపిట్రాఫిక్‌ఇబ్బందులు కలిగించ వద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ రఫీ,ట్రాన్స్కోహరికుమార్, ఫైర్‌ఆఫీసర్ శివప్ప, రూరల్ సీఐ సత్యనారాయణ,తాలూకా సీఐ కళా వెంకటరమణ,టూ టౌన్ సీఐ రాజారెడ్డితోపాటు కమిటీ సభ్యులు,చవితి ఉత్సవ విగ్రహ నిర్వాహకులు,ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సేదా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ

– ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా – స్వాగతం పలికిన రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు పఠాన్ ఖాదర్ ఖాన్




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** వినాయక చవితి పర్వాలేదనిపురస్కరించుకొని మదనపల్లి పట్టణంలో సేదా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలు పంపిణి చేయడం జరిగింది. మంగళవారం స్థానిక బెంగుళూరు బస్టాండ్ తాజ్ హెూటల్ వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా బ్రహ్మ కుమారీస్ ఈశ్వరియా విద్యాలయం పద్మావతి,ధాత్రి ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ స్వాతి చక్రపాణి,ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి,టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ తదితరులతో కలిసి సేదా ఫౌండేషన్ అధ్యక్షులు పఠాన్ ఖాదర్ ఖాన్ మట్టి గణపతి విగ్రహాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ నియోజక వర్గ ప్రజలందరికి వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సేదా ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను అభినందించారు. చవితి పండుగ సందర్భంగా ప్రజలు తలపెట్టిన అన్ని కార్యాలలో విఘ్నములని తొలిగి నిర్విఘ్నంగా కార్యక్రమా లను పూర్తిచేసే విధంగా గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. పఠాన్ ఖాదర్ ఖాన్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే ప్రతి ఏడాది ఉచితంగా వినాయక చవితి పండుగకు మట్టివిగ్రహాలు అందిస్తున్నామని రాష్ట్ర హజ్ కమిటి డైరెక్టర్,తాజ్ హెూటల్స్ అధినేత పఠాన్ ఖాదర్ తెలిపారు. ఈ క్రమంలో వినాయక చవితి పండుగ శుభ సందర్భంగా పర్యావరణపరిరక్షణ ధ్యేయంగా,ప్లాస్టిక్ వినియోగం తగ్గించడమేలక్ష్యంగా,మట్టిప్రతిమలతోపాటు టెంకాయలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇది మత సామరస్యానికి,పర్యావరణ పరిరక్షణకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలోచీకలబైలు సర్పంచ్ ప్రభాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ జం గాల శివరాంరాయల్,జనసేననుండిదారంఅని త, దారంహరి ప్రసాద్, పోత పోలు వెంకటేష్,తెలుగు యువతనాయకులుఆయుబ్,బావాజాన్,శివకృష్ణ ,పూసామోహన్‌రెడ్డికూటమినాయకులు పాల్గొన్నారు.



## పీలేరు మండల ఎమ్మార్వో,సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు



**పీలేరు మేజర్ న్యూస్ :**
మాదిగ దళిత సమస్యలపై పీలేరు మండల ఎమ్మార్వోని సీఐని కలిసిన ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు దళితులయొక్క భూ సమస్యలు అంబేద్కర్ భవన్‌కు భూమి కేటాయించాలని ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఎమ్మార్వో సానుకూలంగా స్పందించి దళితులు సమస్యల పైన వస్తే న్యాయం చేస్తామని అంబేద్కర్ భవన్క భూమి పరిశీలించి ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. మాదిగ దళితుల సమస్యలపై లా అండ్ ఆర్డర్ విషయంలో పీలేరు మండలం సిఐని కలిసిన ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నియోజకవర్గ



పీలేరు మండలం నాయకులు కలిసి కొన్ని సమస్యల పైన మాట్లాడడం జరిగింది ఎక్కడ గాని లా అండ్ ఆర్డర్ విషయంలో దళితులకు ఎలాంటి అన్యాయం జరగదని పీలేరు మండలం సిఐ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎద్దుల చెన్నకేశవులు, అన్నమయ్య జిల్లా గౌరవ అధ్యక్షులు నాగయ్య, ఎరుకుల యానాది సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కిల్లా విజయ్ కుమార్, ఉమ్మడి చిత్తూరు జిల్లా కన్వీనర్‌చంద్రయ్య,పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు గురునాథం,పీలేరుమండల అధ్యక్షులు పురుషోత్తం, ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు, కృష్ణయ్య, గుర్రప్ప,హరినాథ్,భాను,మల్లికార్జున, ఆంజ నేయులు, రమణయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణేష్ విగ్రహాలను వాడుదాం

### పర్యావరణ పరిరక్షణకు చేయూత నిద్దాం - జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** మట్టి గణేష్ విగ్రహాలను వాడుదాం పర్యావరణ పరిరక్షణకు చేయూత నిద్దాం ప్రజలకు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పిలుపునిచ్చారు. బుధవారం నాడు వినాయక చవితి పండుగను పురస్కరించుకొని జిల్లా కాలుష్య నియంత్రణ మండలి మరియు రాయచోటి పురపాలక సంఘం వారి ఆధ్వర్యంలో మంగళవారం రాయచోటి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద మట్టి వినాయక విగ్రహాలను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరిపంపిణీచేశారు.జిల్లాకలెక్టర్ ఆధ్వర్యంలో మొత్తం1500మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ముందుగా మట్టి వినాయక విగ్రహాలకు శాస్త్రోక్తకంగా పూజలు నిర్వహించారు. సహజ రంగులతో తయారు చేసిన మట్టి గణేష్ విగ్రహాలను వాడి వాటిని ప్రోత్స హించాలని పర్యావరణ పరిరక్షణకు మన వంతు బాధ్యతగా చేయూతను అందిద్దామని పిలుపు నిచ్చారు. మట్టి విగ్రహాలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో చేసిన విగ్రహాలను వాడి నీటి కాలుష్యం, భూమి కాలుష్యం చేయకూడదు. రసాయనికంగాకృత్రిమ రంగులతోకూడిన గ్రహా లను వాడి నిమజ్జనం చేయడం వల్ల నీటి కాలు ష్యం అవుతుంది. భూమి సారవంతం తగ్గుతుంది. త్రాగునీటికి ఇబ్బందులు ఏర్పడతాయి. వినా యకునిపండుగను పర్యావరణానికి అనుకూలంగా జరుపుకుందాం. మన చెరువులు, జలవనరులకు నష్టం కలిగించే





వ్యర్థ పదార్థాల వినియోగం తగ్గిందాం. చెరువులు, సరస్సులు జలాశయాలు, జీవరాశుల మనుగడ ముఖ్యమని వాటి సంరక్షణ మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. ముఖ్యంగా పూజా సామగ్రిని కొన్నప్పుడు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ లో ఇస్తున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఇష్టానుసారంగా వినియోగించి పడేయడం వల్ల కాలుష్యం ఎక్కువ అవుతోంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీర్ సుధా, రాయచోటి తాసిల్దార్ నరసింహ కుమార్, మున్సిపల్ కమిషనర్ జి రవి, ఏ ఈఈ అనిల్ కుమార్ రెడ్డి, అనాలసిస్ట్ సునీల్ కుమార్, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

### లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం - రాయచోటి ట్రాఫిక్ సి.ఐ.కుళ్లాయప్ప

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సిబ్బంది అందరికీ మట్టి విగ్రహాలను అధ్యక్షుడు లయన్ పసుపులేటిశ్యామ్ఆర్థికసహాయంతో అందజేయడం జరిగిందని మాజీ అధ్యక్షుడు లయన్ పి.శివారెడ్డి తెలిపారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న రాయచోటి ట్రాఫిక్ సి.ఐ.కుళ్లాయప్ప మాట్లాడుతు ప్రతి ఒక్కరు కులమతాలకు అతీతంగా ప్రశాంతత వాతావరణంలో ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా పండుగ జరుపుకోవాలని తెలిపారు. అనంతరం దాత అధ్యక్షుడు లయన్ పసుపులేటి శ్యామ్ మాట్లాడుతు వినాయక నవరాత్రులను పర్యావరణ రహితంగా ఆనందంగా జరుపు కోవాలని పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరూ మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించాలని తెలిపారు.అనంతరం శ్రీ సాయి ఇంజనీరింగ్ కళా శాల అసిస్టెంట్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతు



లయన్స్ క్లబ్ వారు మా కళాశాలలో పలు రకాల సేవలుచేశారనికూడామాకళాశాల సిబ్బంది అందరి కీమట్టివిగ్రహాలనుఅందజేశారనితెలిపారు. కార్యక్ర మంలోఉపాధ్యక్షుడులయన్ వి.హరీష్ చంద్ర, కార్యదర్శిలయన్షేక్ఇందాద్ అహమ్మద్, కళాశా లసిబ్బంది,విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

# అమరావతి రైతుల తరహాలో ఉద్యమిస్తాం

### - అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటిని కొనసాగించాలి - యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి

**సంబేపల్లి మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటినే కొన సాగించా లని,గతంలో రాష్ట్ర రాజధానిగా అమరావతి నే ఉంచాలని అక్కడ రైతులు చేసిన ఉద్యమ తరహాలో రాయచోటి ప్రాంత ప్రజలు ఉద్యమిస్తామని రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు 2024 ఎన్నికల సందర్భంగా రాయచోటి బహిరంగ సభలో ప్రజలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అన్ని విధాలా పరిశీలించి రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని శాసన సభ నియోజకవర్గాల, మండల నైసర్గిక స్వరూపాలు దృష్టిలో ఉంచుకొనిఅన్నమయ్యజిల్లాకేంద్రంగా రాయ చోటిని నిర్ణయించడం జరిగిందన్నారు. త్వరలో జరిగే పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన చేసిన తర్వాతనేజిల్లాల పునర్వ్యవస్థీ కరణ చేస్తే సహేతుకంగా ఉంటుందని తెలి పారు.అన్నమయ్య జిల్లాపరిధిలోనిఎంపీ, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు, స్థానికప్రజాప్రతినిధులు,రాజకీయపార్టీల నాయ కులు,దీర్ఘకాలికప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని తమ సుస్పష్టమైన వైఖరి ప్రకటించాలని కోరారు.



## సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మదర్ తెరిసా జయంతి వేడుకలు

**రాయచోటి రూరల్ మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం నాడు విశ్వమాత, నోబెల్ బహుమతి గ్రహీత, దయామూర్తి మదర్ తెరిసా 115వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ డా. ఎం. సుధాకర్ రెడ్డి, రాయచోటి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కుల్లాయప్ప, లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ మహమ్మద్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్యామ్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు కలిసి మదర్ తెరిసా చిత్రపటానికిపూలమాలవేసి నివాళులర్పించారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కుల్లాయప్ప మాట్లాడుతూ “ప్రార్థించే పెదవుల కంటే సాయం చేసే చేతులు మిన్న” అనే నినాదంతో మదర్ తెరిసా తన జీవితాన్ని సమాజ సేవకు అంకితం చేసారని, అనాధాశ్రమాలు, ధర్మశాలలు, వ్యాధి గ్రస్తులకు కేంద్రాలను ఏర్పాటు చేసి వేలాదిమందికి ఆదరణ, ఆత్మస్థైర్యం కల్పించారని తెలిపారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండుగను ఆనం దంగా, సురక్షితంగా జరుపుకోవాలని, నిమజ్జన సమ యంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.డా. ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మదర్ తెరిసా తన దయా గుణం, సేవాస్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచారని, వాటికన్ సిటీ ఆమెకు “సెయింట్ హుడ్” గౌరవం ప్రకటిం చిందని గుర్తుచేశారు. విద్యార్థులు మదర్ తెరిసా



జీవితం నుంచి ప్రేరణ పొందుతూ సమాజ పట్ల కరుణా దృష్టితో సహాయం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపాల్ డా. వి. వెంకటరమణ, లయన్స్ క్లబ్ సభ్యులు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కె. రెడ్డయ్య, విభాగాధిపతులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయక చవితి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన విశ్వ హిందూ పరిషత్ కమిటి సభ్యులు



**రైల్వే కోడూరు రూరల్, మేజర్న్యూస్ :** రైల్వేకోడూరునియోజకవర్గంలో విశ్వహిం దూ పరిషత్ కమిటి సభ్యులు ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ప్రజలం దరికీ ప్రఖండ కమిటీ అధ్యక్షులు పుల పుత్తూరి సుదర్శన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.పండుగ పర్వదినాన మొదటి గాచంద్రుని చూస్తే నీలాపనిందలు కలుగు రాయినిహిందూపురాణాలు చెబుతున్నా యని ప్రఖండ కార్యదర్శి సురేష్ రాజు అన్నారు. అందుకే ఆ పూజలో శమంతకో పాఖ్యనం కథ విని తలపై అక్షింతలు వేసుకోవాలని, ఒకవేళ చంద్రడుని చూసినా నిందలు తొలిగి పోతాయని పెద్దలు చెపుతుం టారని ఆయన అన్నారు. ఈ గణనాథుని పండుగను పురస్కరించుకుని నియోజకవర్గంలోని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో మనసాంప్రదాయాలతోపండుగనుజరుపుకోవాలని,అలాగే గజానన మండ పాల దగ్గర అశ్లీల నృత్యాలు రాజకీయ ప్రకంపనలు లేకుండా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలనికోరుకుంటూలంబోదరుని పండుగను ప్రశాంతంగా జరుపు కోవాలని, నిదానమే ప్రధానం అన్న సూత్రం పాటించాలని విశ్వహిందూ పరిషత్ కమిటి ప్రఖండ కార్యదర్శి ఉమ్మలరాజు సురేష్ రాజు తెలిపారు.

## ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ



**ములకలచెరువు, మేజర్న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలో వినాయక చవితి సందర్భంగా మంగళవారం మాజీ జెడ్పిటిసి కువైట్ శంకర్ జ్ఞాపకార్థం ఆయన సతీమణి సుజాత, కుమారుడు పూల పవన్ కుమార్ స్థానికులకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు, మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేసామన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్తో తయారు చేసిన విగ్రహాల వలన, నీళ్లు కలుషితమై ఎన్నో జీవరాసుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. అందువలన ప్రతి ఒక్కరూ మట్టితో తయారు చేసిన విగ్రహాలనే పూజించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీని వాసులు,కె.విరమణ,రెడ్డప్ప, రమణప్ప, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన దివ్యాంగులందరికీ పెన్షన్ అందేలా చూస్తాము

### ఎంపీడీవో రామచంద్ర రెడ్డి

**సుండుపల్లె మేజర్న్యూస్ :** స్థానిక కేంద్రమైన సుండుపల్లె ఎంపీడీవో నందు దివ్యాంగులు రామచంద్రారెడ్డిని కలిశారు. అలాగే నిజమైన దివ్యాంగులు చాలా నష్టపోతున్నారని అలాగే నిజమైన దివ్యాంగులకు వెంటనే పెన్షన్ మంజూరుచేయాలనివారినివెంటనేగుర్తించి వారుకు తగి న్యాయం చేయాలని, నిజమైనతిట్లత్వం ఉన్న వారు ఎవరైతే ఉన్నారో వారిని గుర్తించి వారికి వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని, దివ్యాంగుల జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి. షేక్. అబ్దుల్ ఖలీల్ . ఎంపీడీవో ను కోరారు. దానికి వెంటనే స్పందిస్తూ సుండుపల్లి మండల ఎం.పీ.డీ.వో . మీరు ఎవరు అధైర్యపడవద్దు నిజమైన వికలాంగులు ఎవరైతే ఉంటారో వారి అందరికీ మళ్లీ ఒకసారి రీ ఎరిఫికేషన్ అనే కార్యక్రమము ఏర్పాటు చేయబడుతుంది. అది అయిన వెంటనే ఎవరైతే నిజమైనవికలాంగులుఉన్నారోవారి అందరికీ టెన్షను మంజూరు అవుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకుడు షేక్. ఆఫ్రిత్, దివ్యాంగుల జే.ఏ.సీ. రాష్ట్ర ప్రచార కార్యదర్శి షేక్ అబ్దుల్ ఖలీల్, సుండుపల్లెలో ఉండే పలువురు వికలాంగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# నిరుపేద బాధిత కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఒక వరం

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి.

**రాజంపేట,మేజర్‌న్యూస్:** బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తిజగన్మోహన్ రాజు తెలియజేశారు. మంగళవారం రాజంపేట టిడిపి కార్యాలయం నందు పలువురి నిరుపేద బాధిత కుటుంబాలకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేద బాధిత కుటుంబాలు భరోసా అందిస్తామని అలాగే సీఎం సహాయ నిధి బాధితులకు ఒక వరం లాంటిదని, రాష్ట్రం అప్పులోఊబిలో ఉన్న వాటన్నిటిని పక్కనపెట్టి పేదల కోసం మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు పేదల పక్షపాతిగా ఈ నిర్ణయం తీసుకున్నారనన్నారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబాలు మాట్లాడుతూ మేము హాస్పిటల్లో వైద్యం చేయించుకోలేక మా ఇబ్బందులు చూసి రాష్ట్ర సీఎం నారా చంద్రబాబు నాయుడు మాకు అంత ఇంతో మేలు చేయడం మాకు చాలా



సంతోషంగా ఉందనీ, కావున మన రాష్ట్ర సీఎం చంద్రబాబు కి, రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్ రాజు గకి ధన్యవాదాలు తెలిపారు.

## రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ ఎస్పీ డీసీఎల్ అధికారులు



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన రాజంపేట ఏపీ ఎస్పీ డీసీఎల్ అధికారి రాజశేఖర్ రెడ్డి, అడిషనల్ డీఈ సురేంద్రనాథ్, సౌత్ ఏఈ షఫీ, రూరల్ ఏఈ ఈశ్వర్ రాజు, నార్త్ ఏఈ శ్రీనివాసులు, నందలూరు ఏఈ బాలసుబ్రమణ్యం, కాంట్రాక్టర్ శ్రీహరి, రవి, వరదయ్య తదితరులు సన్మానించడం జరిగినది.

## ఉమ్మడి కడప జిల్లా సాఫ్ట్ బాల్ మహిళా జట్టు ఎంపిక



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** ఈనెల 30 31 వ తారీఖున గుంటూరు జిల్లా సత్తెనపల్లి లో జరిగే రాష్ట్ర స్థాయి సీనియర్ సాఫ్టు బాల్ మహిళల ఉమ్మడి కడప జిల్లా జట్టు ను మంగళవారం పులివెందులలో ఎంపిక చేశారు. సాఫ్టు బాల్ రాష్ట్ర అసోసియేషన్ ఆదేశాల మేరకు గుంటూరు నుండి నరసింహారెడ్డి, శ్రీనివాసులు, చిత్తూరు నుండి రమేష్ లు కడప జిల్లా జట్టుఎంపికలునిర్వహించారు. ఉమ్మడిజిల్లానుండిదాదాపు75మంది క్రీడాకారిణిలుపాల్గొనగాఅందులో 16 మంది జట్టును ఎంపిక చేశారు. కడప జిల్లా మహిళల జట్టు,బి. పద్మావతి,ఎల్. ప్రమీల,ఎస్. ఆయుషా,కె. విజయ సి. ముంతాజ్,పి. ఐశ్వర్యపి మౌనిక,ఎన్. బేబీ కే .అమృత, ఏ. వైష్ణవి ఎం. మధులత, పి. వీ. ఎస్. మధురిమబి. సుహాసిని,గంగాదేవిఎన్‌కౌశిలు ఎంపికయ్యారు

# ప్రతి పాఠశాలలో స్కౌట్ యూనిట్ తప్పనిసరి

- దేశభక్తికి, సేవాభావానికి ప్రతీక స్కౌట్స్ - శిక్షణ పూర్తి చేసుకున్న యూనిట్ లీడర్లకు ధ్రువపత్రాల జారీ - జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రమణ్యం వెల్లడి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** పాఠశాల విద్యాశాఖ గౌరవ కమిషనర్ ఆదేశాల మేరకు అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో స్కౌట్ యూనిట్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని జిల్లావిద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం సూచించారు. రాయచోటి లోని డైట్ నందు మంగళవారం ఉదయం పిఎంశ్రీ (ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) పాఠశాలల ప్రిన్సిపాల్స్ కు, ప్రధానోపాధ్యాయు లకు, యూనిట్ లీడర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిట్ లీడర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 39 పీఎం శ్రీ పాఠశాలల్లో స్కౌట్ కార్యకలాపాల కోసం సమగ్ర శిక్ష ద్వారా కేటాయించబడిన 50 వేల రూపాయలనునిబంధనల ప్రకారం ఖర్చు చేయాలన్నారు. విద్యార్థుల లో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి స్కౌట్ శిక్షణ దోహదపడుతుందన్నారు. స్కౌట్ లో ప్రవేశం పొందడం వల్ల విద్యార్థులకు దేహదారుఢ్యం, నిజాయితీ, ధైర్య సాహసాలు, సేవాగుణం లాంటి ఉత్తమ పౌరసత్వ లక్షణాలతో పాటు విద్య, ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్ సౌకర్యం లభిస్తుంద న్నారు. స్కౌటిజం ద్వారా మెరుగైన సమాజం ఏర్పడుతుందన్నారు. అనంతరం స్కౌట్ జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి అకా






డమిక్ క్యాలెండర్ ప్రకారం పాఠశాలల్లో నిర్వహించవలసిన స్కౌట్ కార్యకలాపాల గురించి వారికి అవగాహన కలిగించారు. స్కౌట్ నందు ప్రవేశం పొందిన విద్యార్థుల వివరాలను ఆన్లైన్లో ఏ విధంగానమోదుచేయాలోపవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం స్కౌట్ నందుశిక్షణపూర్తి చేసిన యూనిట్ లీడర్లకు డీఈవో ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర్, సమగ్ర శిక్ష అసిస్టెంట్ ఏఎమ్ఓ షమీవుల్లా ,స్కౌట్ మాస్టర్స్, గైడ్ కెప్టెన్స్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టకాలంలో ప్రజలకి కొండంత అండ ముఖ్యమంత్రి సహాయనిధి

– చెక్కులు పంపిణీ వేళ ఎమ్మెల్యే షాజహాన్ బాషా

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పేదవాడు అనారోగ్యంతో ఆసుపత్రి పాలై అప్పులు చేసి కష్టాల్లో ఉన్న సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదుకుంటున్నాడని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. మంగళవారం మదనపల్లి గ్రామీణ మండలం, సిటిఎం పంచాయతీ చిన్నాయని చెరువుపల్లెకి చెందిన జయకృష్ణకు 1,78,174 రూపాయలు, దయ్యాలవారి పల్లికి చెందిన శ్రీనివాసులకు రూ. 1,20,000 చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమం,అభివృద్ధితోపాటు పేద ప్రజలను కష్టాల్లో సైతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదుకుంటున్నారని, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి నిరుపేదలకు వైద్య సేవలు అయిన ఖర్చులను అందిస్తూ ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా ఉన్నారని కొనియాడారు. మదనపల్లి నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఐదు కోట్ల రూపాయలకు పైగా ముఖ్యమంత్రి సహాయని చెక్కులనుఅందించడం జరిగిందని,నేడు 2,90, 000 ఇద్దరూ బాధితులకు అందించడం జరిగిందన్నారు. బాధితుని ఇంటికి వద్దకు వెళ్లి నేరుగా చెక్కులు అందించిన ఘనత తెలుగుదేశం పార్టీకే



దక్కుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి స్వామి,బిజెపి నాయకులు ఓసూరి కిరణ్,చల్లా నరసింహులు,మిట్టపల్లిరాజు,శంకర్‌రెడ్డి, నరసింహులు,చలపతి,చిటికెవెంకటరమణారెడ్డి, కూరాకులశ్రీనివాసులు,నవీన్ చౌదరి,బాలు స్వామి,జెసిబి వేణు,చల్లాశ్రీనివాసులుపెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశంపార్టీ నాయకులకు,కార్యకర్తలకు, అభిమాను లకు, మిత్రులకు,బంధువులకు మీడి యా సోదరులకు రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమ ండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. రాయచోటి నియోజకవర్గ ప్రజలందరికీ గణనాథుడు అన్నివేళలా దీవిస్తూ మీరు ఏ పని మొదలుపెట్టినా ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తయ్యేటట్లు చూడాలని ఆ మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# విఘ్నాలను తొలగించే విజ్ఞాన స్వరూపుడే వినాయకుడు

వినాయక చవితి సందర్భంగా గడికోట శ్రీకాంత్ రెడ్డి శుభాకాంక్షలు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** విజ్ఞానానికి సంకేతంగా, విజయానికి మార్గదర్శిగా సర్వవిఘ్నాల అధిపతి వినాయకుడు నిలుస్తారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. వినాయకుడు అంటే అంకిత భావానికి, అదృశ్య శక్తికి, అసాధ్యాన్ని సాధ్యమయ్యే బలానికి నిలువు దర్పణమన్నారు. ప్రతి కార్యం ఆయన ఆశీర్వా దంతోనే సాఫల్యాన్ని పొందు తుందన్నారు. చదువుకు, జ్ఞానానికి, విజయానికి, సామర్థ్యానికి మొదటిపీఠిక గణపతిదేనన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై స్పష్టమైన సందేశం ఇచ్చిన శ్రీకాంత్ రెడ్డి భక్తితో పూజ చేయడం ఎంత అవసరమో, భూమాతను కాపాడటం కూడా అంతే అవసరమని పేర్కొన్నారు. అందుకే మట్టి గణపతులను ఉపయోగించి, ప్రకృతికి అనుకూలంగా పండుగ జరుపు కోవాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. వినాయకుడి దయతో వర్షాలు సంవృద్ధిగా కురవాలని, రైతులు, ప్రజలు సుభిక్షంగా, ఆరోగ్యంగా, సుఖ సంతోషాలతో, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆయన ఆకాం క్షించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు శ్రీకాంత్ రెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# మొక్కజొన్న పశుగ్రాస విత్తనాలు సద్వినియోగం చేసుకోండి

పశు వైద్యాధికారి విక్రంరెడ్డి

**తంబళ్లపల్లె మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని పాడి రైతులకు పది టన్నుల సబ్సిడీ మొక్కజొన్న పశుగ్రాస విత్తనాలు అందుబాటులో ఉన్నాయని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి విక్రమ్ రెడ్డి కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని కన్నెమడుగు, గుండ్లపల్లి, కోసువారిపల్లి, కోటకొండ, గోపిదిన్నె, కొటాల గ్రామీణ పశువైద్యశాలల్లో విత్తనాలు అందుబాటులో ఉన్నాయని 50% సబ్సిడీతో ఐదు కిలోల మొక్కజొన్న సంచి రూ 85 లకు రైతులు ఆధార్ కార్డు, పాస్ బుక్ నకలుతో పొందవచ్చున్నారు. ఈ అవకా శాన్ని పాడి రైతులుసద్వినియోగంచేసుకోవాలనిఆయనకోరారు. ఈసందర్భంగా కన్నెమడుగుపశు వైద్యశాలలో మొక్కజొన్న విత్తనాలను డాక్టర్ విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకుటిడిపిగ్రామకమిటీ అధ్యక్షుడు సురేంద్ర, కార్యదర్శి భూమిరెడ్డి, బిజెపి మాజీమండలఅధ్యక్షుడుభాస్కర్ రెడ్డి,యువగళంనేతబాలరాజు, శంకర్ రెడ్డిలు పంపిణీచేశారు. కార్యక్రమంలో పశు వైద్యసిబ్బందిరమేష్,రైతులు పాల్గొన్నారు.



# బొజ్జ గణపయ్య...ప్రజలకు నీ ఆశీస్సులు ఉండాలయ్యా



– కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి,పసుపులేటి శశి ఆకాంక్ష

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** దేశవ్యాప్తంగా హిందువులు చాలా ప్రాముఖ్యతనిచ్చే అతి ముఖ్యమైన పండుగ వినాయక చవితి అని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి,ఆయన తనయుడు పసుపులేటి శశిలు పేర్కొన్నారు.నేడు వినాయక చవితి పండగ సందర్భంగా కురవంక గ్రామపంచాయతీ ప్రజలకు,నియోజవర్గ ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలిపారుఈ సందర్భంగా పండుగను ఉద్దేశించి సర్పంచ్ చలపతి మాట్లాడుతూ పోలీస్ శాఖ అధికారుల ఆదేశాలు పాటిస్తూ,సాంప్రదాయబద్ధంగా పండగను జరుపుకోవాలన్నారు.యువకులు,మహిళలు,స్నేహితులు కలిసి జరుపుకునే పండుగలలో వినాయక చవితి పండుగ ఒకటేనన్నారు.వినాయక చవితి భారతీయుల అతి ముఖ్య పండుగలలో ఇది ఒక పండుగఅన్నారు. పార్వతి పరమేశ్వరుల కుమారుడైన గణపతి పుట్టినరోజు నాడు వినాయక చవితిని జరుపుకోవడం ఆనవాయితీగా అన్నారు.ప్రతి ఏడాది బాద్రపద మాసం శుక్ల చతుర్థి మధ్యాహ్నం శుభ సమయంలో హస్తనక్షత్రం రోజున చవితి ఉత్సవాలు ప్రారంభమవుతాయని,హిందూ ధర్మ శాస్త్రాలు ప్రతిరోజు వేద శ్లోకాలు, ప్రార్థనలు,పూజలు జరుగుతాయన్నారు.ఎరుపు రంగు గణేష్ విగ్రహం,బప్పా శక్తి,అభిరుచి,శక్తిని సూచిస్తుందన్నారు.తెల్లటి గణేష్ విగ్రహం సాధారణంగా స్వచ్ఛత,శాంతి ప్రశాంతతను సూచిస్తుందన్నారు.ఇది విఘ్న నగర్త పాత్రను కూడా తెలియజేస్తుందన్నారు.హిందువులు ఏ కార్యక్రమాన్ని ప్రారంభించిన పూజలు,నోములు,వ్రతాలు చేసిన ఎటువంటి విఘ్నాలు ఆటంకాలు లేకుండా కొనసాగాలని తొలి పూజను గణనాదునికే చేస్తారన్నారు.పార్వతి తనయుడు అనుగ్రహం పొందితే అన్ని కార్యాలు దిగ్విజయం అవుతాయని ప్రజల ప్రగాఢ నమ్మకం.భద్రపద శుక్లపక్ష చవితి రోజునే వినాయకుడు దినం జరిగిందని, గణాధిపత్యంవచ్చిందనిపలుకథలు ప్రచారంలో ఉన్నాయి.అయితే విఘ్నాధిపతిగా గణనాథుడు పూజలు అందుకుంటున్నాడు.ఈ వినాయక చవితి పండుగను కుల,మతాలకు అతీతంగా జరుపుకోవడం భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయంగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సైనికుడు శివారెడ్డి, చిప్పిలి హరి,కురవంక కుమార్,కైఫ్ మోహన్,కార్తీక్,తదితరులు ఉన్నారు.

# మట్టి గణపతిని పూజిద్దాం – పర్యావరణాన్ని కాపాడుదాం

– కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా

– రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మట్టి గణపతిని పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడి,కాలుష్యాన్ని నివారిద్దామని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా అన్నారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మరియు మదనపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.గణనాథుని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని,స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంత సకల సౌభాగ్యాలతో,ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు.వినాయక చవితి పండుగతో గణనాథుని ఆశీస్సులతో మీరు చేపట్టిన ప్రతిపనిలోవిఘ్నాలన్నితొలగిపోయిఎల్లప్పుడూ అందరూ సంతోషంగా ఉండాలనికోరుకుంటూరాష్ట్రప్రజలందరికీవినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు.

# పర్వదినాలు భారతీయ సంస్కృతి,సాంప్రదాయాలకు నిదర్శనం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తొలిపూజ అందుకునే గణనాథుడి దయ అందరిపై వుండాలని,ప్రజలందరికీ శుభం కలిగించాలని మదనపల్లె నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ కోరుకున్నారు.బుధవారం వినాయక చవితి పండుగని పురస్కరించుకొని మదనపల్లె నియోజకవర్గం ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలంతా ఆహ్లాదకరమైన వాతావరణంలో పండుగ జరుపుకోవాలని, వాడవాడలు చవితి పందిళ్లతో,చిన్నారుల ఆటపాటలతో తొమ్మిది రోజుల పాటు కళకళలాడుతూ వుండాలని ఆకాంక్షించారు.పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ మట్టి వినాయకుని పూజించాలని,ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ బొమ్మలకు దూరంగా వుండాలని సూచించారు.రాష్ట్ర ప్రజలకు ఎలాంటి విపత్తులు రాకుండా చూడాలని ఆ వక్రతుండ మహా గణపతిని కోరుకున్నారు.అదేవిధంగా లంబోదరుడి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి,పంటలు బాగా పండి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.